క్లుప్తంగా

సీఎం జగన్‌కు ఆమంచి కృతజ్ఞతలు

పర్చూరు: గుంటూరు చానల్‌కు సంబంధించి అన్ని అవరోధాలను తొలగించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.145 కోట్లు విడుదల చేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ తెలిపారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ పరిధి ఇనగల్లు గ్రామంలో 11.17 ఎకరాలు, గర్నెపూడి గ్రామంలో 21.41 ఎకరాలు, ఏదుపాడు గ్రామంలో 16.62 ఎకరాల చొప్పున మొత్తం 49.20 ఎకరాల భూసేకరణకు సంబంధించి ఆదివారం నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నట్లు ఆమంచి తెలిపారు.

పాఠశాలల నిర్వహణ పటిష్టంగా ఉండాలి


కేశవరప్పాడులో ఎండీఎంను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రమేష్‌బాబు

కేశవరప్పాడు (కారంచేడు): ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ పటిష్టంగా ఉండాలని ఎంపీడీఓ రమేష్‌బాబు అన్నారు. శనివారం మండలంలోని కేశవరప్పాడు ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ఉదయం అసెంబ్లీ సమయం నుంచి విద్యార్థులకు ఎలాంటి విద్యా బోధనలు జరుగుతున్నాయో పరిశీలించారు. పాఠశాలకు సంబంధిందించిన అన్ని రకాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేశారు.

ఆశ్రమ నిర్మాణానికి విరాళం


ఆశ్రమ నిర్వాహకుడు చందుకు విరాళం అందజేస్తున్న శంకర్

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులో నిర్మాణం జరుపుకుంటున్న అమ్మ అనాథ ఆశ్రమ నూతన భవనం కోసం ఓ హోటల్ సర్వర్ తన రెండు నెలల వేతనాన్ని విరాళంగా అందజేశాడు. స్థానిక నాగరాజుపల్లి సెంటర్‌లోని ఆదిత్య హోటల్‌లో సర్వర్‌గా పనిచేస్తున్న శంకర్ రెండు నెలల వేతనం రూ. 18 వేలు ఆశ్రమ నిర్వాహకుడు గుంటుపల్లి చందుకు అందజేశారు. శంకర్ దాతృత్వాన్ని స్థానికులు అభినందించారు.

శనగల కొనుగోలు ప్రారంభం


పమిడిపాడులో శనగల కొనుగోలును ప్రారంభించిన సొసైటీ సిబ్బంది

మేదరమెట్ల: కొరిశపాడు మండల పరిధిలోని గ్రామాల శనగ రైతులు పమిడిపాడు సొసైటీ ఆధ్వర్యంలో విక్రయించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సొసైటీ జిల్లా డైరెక్టర్ అలవల శేఖరరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పమిడిపాడు సహకార సంఘం ద్వారా శనగ పంటను కొనుగోలు చేస్తున్నట్లు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శనివారం సొసైటీ కార్యాలయంలో శనగల కొనుగోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈమని శ్రీనివాసరెడ్డి, గ్రామస్తులు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

అద్దంకి: బైకు అదుపు తప్పి నడుపుతున్న వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన సంతమాగులూరు మండలంలోని అడవిపాలెం గ్రామంలో శనివారం జరిగింది. అడవిపాలెం గ్రామానికి చెందిన సీహెచ్ నాయక్ బైకుపై వెళ్లున్నాడు. ఈ క్రమంలో గ్రామ సమీపంలో బైకు అదుపు తప్పడంతో కిందపడి తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది వాహనంలో క్షతగాత్రుడిని వినుకొండ వైద్యశాలకు తరలించారు.

వెయిట్ లిఫ్టర్‌కు అభినందనలు

చీరాల: మహిళల జాతీయ స్థాయిలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో చాంపియన్‌షిప్‌గా గెలుపొందిన నూతలపాటి ద్వారకను శ్రీగౌతమి విద్యా సంస్థల అధినేత ఎంసీహెచ్ వెంకటేశ్వర్లు శనివారం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. క్యాంపస్ ఇన్‌చార్జి రాజేంద్ర ప్రసాద్, ప్రిన్సిపాల్ శ్యాంప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కమిషనర్‌గా రామచంద్రారెడ్డి

చీరాల: మున్సిపల్ కమిషనర్‌గా కె.రామచంద్రారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత కమిషనర్ సి.హెచ్ మల్లేశ్వరరావును నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు.


తడిసిన మిరప పంటను పరిశీలిస్తున్న చైతన్య


బల్లికురవలో ఇ- పంట నమోదు చేయిస్తున్న ఏవో

రైతులకు కొండంత అండ

- ఇ- పంట నమోదుతో బహుళ ప్రయోజనాలు
- రబీలో 18650 హెక్టార్లుల్లో ఇ- పంట నమోదు
- పంగులూరు, అద్దంకి మండలాల్లో శనగల కొనుగోలు కేంద్రాలు
- పంటలను పరిశీలించిన కృష్ణచైతన్య

బల్లికురవ: ప్రభుత్వం వివిధ పంటల సాగు చేస్తున్న రైతులకు పంట ఉత్పత్తులు అమ్ముకోవటంతో పాటు విపత్కర పరిస్థితుల్లో తోడ్పాటు ఇచ్చేందుకు ప్రవేశపెట్టిన ఇ- పంట నమోదు సత్ఫలితాలను ఇస్తోంది. అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ, సంతమాగులూరు, పంగులూరు, కొరిశపాడు, అద్దంకి మండలాల్లో రబీలో ఆహార ధాన్యమైన వరి, మొక్కజొన్న, పత్తి, పప్పుశనగ, కూరగాయలు, నువ్వు, పొద్దుతిరుగుడు, పొగాకు సాగును 18650 హెక్టారుల్లో చేపట్టారు.

నమోదు చేసుకునే విధానం..

ఖరీఫ్, రబీల్లో గ్రామాల వారీగా పంట సాగు చేపట్టిన రైతులు ఆ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో పొలం 1బీ, ఆధార్‌కార్డు జెరాక్స్‌తో వీఏఏకు ఇ- పంట నమోదుకు దరఖాస్తు చేసుకోలి. వీఏఏ పొలం వద్దకు వచ్చి పంటను పరిశీలించి రైతు ఫొటోతో అప్‌లోడ్ చేస్తారు. కౌలు రైతులు, సీసీఆర్‌సీ కార్డుతో లేదా రైతు అంగీకార పత్రంతో. దరఖాస్తు చేసుకోవచ్చు. ఇ- పంట నమోదు చేసుకున్న రైతులకు వైఎస్సార్ ఉచిత పంటల బీమా, లక్షలోపు రుణం తీసుకున్న రైతులకు ఉన్న వడ్డీతో పాటు పండించిన పంటలను అమ్ముకునేందుకు రిజిస్ట్రేషన్‌తో అవకాశం కల్పించారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రైతులు పండించిన పంటలకు మద్దతు ధరతో పాటు 21 రోజుల లోపు సొమ్ము చెల్లించేందుకు ఆయా మండలాలు, ప్రధాన గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవలే అద్దంకి మండలంలోని మణికేశ్వరం, శింగరకొండ పాలెం, అద్దంకి, పంగులూరు చందలూరు గ్రామాల్లో శనగ కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య ప్రారంభించారు.

విపత్కర పరిస్థితుల్లో పరిహారం

ఇ- పంట నమోదు చేసుకున్న రైతులకు అకాల వర్షాలు, విపత్కర పరిస్థితుల్లో పంట నష్ట పోతే ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీలు, పరిహారం తడిసిన పంటను కొనుగోలు చేస్తుంది. రెండు రోజుల క్రితం బల్లికురవ, సంతమాగులూరు మండలాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పండ్ల తోటలైన అరటి, బొప్పాయి, కల్లాల్లో తడిచిన మిర్చి, నేల వాలిన మొక్కజొన్న పొలాలను మార్టూరు వ్యవసాయ శాఖ ఏడీఏ కేవీ శ్రీనివాసరావు, ఏవోలు ఎస్‌వీపీ కుమారి, లావణ్య, రాష్ట్ర శాప్‌నెట్‌చైర్మన్, అద్దంకి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కృష్ణ చైతన్య పరిశీలించారు.

> **ఇ- పంట నమోదు చేసుకోండి:**
> 
> రైతు పంటను సాగు చేపట్టగానే ఈ పంటను విధిగా చేపట్టాలి. నాలుగు సంవత్సరాలుగా ఇ- పంట నమోదుపై పత్రిక ప్రకటనలు, గ్రామాల వారీగా అవగాహన సదుస్సులు నిర్వహిస్తుంటే ఇప్పటికి 90 శాతం మంది రైతులు నమోదు చేసుకున్నారు.
> వ్యవసాయాధికారి: ఏఎస్‌వీపీ కుమారి

పశువులకు టీకాలు వేయించండి


వేటపాలెం: పశువుకి టీకా వేస్తున్న వైద్యాధికారి పుష్పలత


చినగంజాం: పశువులకు టీకాలను వేస్తున్న పశువైద్యాధికారి కిరణ్‌కుమార్


అద్దంకి: పశువులకు టీకా వేయిస్తున్న కృష్ణచైతన్య

చినగంజాం: పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను మరచి పోకుండా వేయించాలని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో గాలి కుంటు వ్యాధి టీకాలను వేసే కార్యక్రమాన్ని పశువైద్యాధికారి బండ్ల కిరణ్‌కుమార్ ఏర్పాటు చేయగా బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పశు పోషకులు పశువైద్య సిబ్బందికి సహకరించి తమ పశువులన్నింటికి టీకాలను వేయించాలని సూచించారు. మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అక్కల రామకృష్ణారెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్‌లు మొబీనా, చావా కోటేశ్వరరావు, జేవీఓ కిషోర్, అటెండర్ శేషమ్మ, గోపాల మిత్ర ఏడుకొండలు పాల్గొన్నారు.

వేటపాలెం: ప్రభుత్వం పశుసంవర్థక శాఖ ద్వారా పశుపోషకుల పశువులకు ఉచిం తంగా అందిస్తున్న గాలికుండు వ్యాధి టీకాలను సద్వినియోగించుకోవాలని జెడ్పీటీసీ బండ్ల తిరుమలాదేవి సూచించారు. స్థానిక పశు వైద్య కేంద్రంలో పశుసంవర్థక శాఖ ద్వారా ఉచితంగా అందిస్తున్న గాలికుండు టీకాల పంపిణీ కార్యక్రమాన్ని జెడ్పీటీసీ ముఖ్య అతిథిగా పాల్గొని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అసిసెంట్ డైరెక్టర్ సజ్జా చిట్టిబాబు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నుంచి ఏప్రిల్ 24 వరకు గాలికుంటు వ్యాధి టీకాలు అన్ని గ్రామాల్లో పశువులకు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ఈ వ్యాధి రాకుండా రైతులు వారి పశువులకు ముందస్తుగా టీకాలు వేయించు కోవాలన్నారు. పశువైద్యాధికారి గుత్తి పుష్పలత, ఏహెచ్‌సీ వెంకట్రావు, కృష్ణాంజనేయులు పాల్గొన్నారు.

సకాలంలో టీకాలు వేయించాలి

అద్దంకి రూరల్: గాలి కుంటు వ్యాధిని నివారించాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. శనివారం స్థానిక పశు వైద్యశాలలో మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకితే పాలు తాగే దూడలు చనిపోతాయన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, వైస్ చైర్మన్ పద్మేష్, ఏడీఏ మోహన్‌రావు, స్థానిక నాయకులు సందిరెడ్డి రమేష్, కాకాని రాధాకృష్ణమూర్తి, కొల్లా భవనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం


సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు

చీరాల రూరల్: దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా ఇచ్చేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయడంపై ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పేరాల దళిత యూత్ ఆధ్వర్యంలో శనివారం వైఎస్ఆర్ విగ్రహం వద్ద పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్రంలోని దళిత క్రిష్టియన్లు హర్షిస్తున్నారని చెప్పారు. చిన్నబ్బాయి, నరేష్, చిన్ని, సురేష్, చింటు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు బియ్యం పంపిణీ


నూతలపాడులో బియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం

పర్చూరు: మండల పరిధిలోని నూతలపాడు గ్రామంలోని ఆశ్రయ వృద్ధుల ఆశ్రమంలో దాత ఇంకొల్లు ఆదర్శ హైస్కూల్ కరస్పాండెంట్ విజయభాస్కర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు 160 కేజీల బియ్యాన్ని శనివారం అందజేశారు. నిర్వాహకులు భవనం శ్రీనివాసరెడ్డి, జయలక్ష్మి దాతలకు అభినందనలు తెలిపారు.

పరిశోధన రంగంలో రాణించాలి


రక్త పరీక్ష చేస్తున్న విద్యార్థిని


పర్చూరు శారదా స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ నాగేశ్వరరావు

పర్చూరు: పరిశోధన రంగంలో విద్యార్థులు రాణించాలని ఎంఈఓ డి.నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన పర్చూరు శారదా విద్యాసంస్థలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ నాగేశ్వరరావు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సైన్స్ ఎగ్జిబిషన్‌లో హైస్కూల్ 56 ప్రాజెక్టులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 70 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఎంఈఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు వినూత్న ఆలోచనలు కలిగి నూతన ఆవిష్కరణల వైపు దృష్టి నిలపాలని కోరారు. అదే విధంగా శారదా ప్రాథమిక పాఠశాలలోని పిల్లలు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆసక్తికరంగా ఉత్సాహాన్ని నింపేవిధంగా ఉన్నాయని వారిని అభినందించారు. కరస్పాండెంట్ కె.రామకోటేశ్వరరావు, డైరెక్టర్ కె.శారదాదేవి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ప్రసన్న, సైన్స్ టీచర్లు వంశీకృష్ణ, బాలస్వామి, ప్రియదర్శిని, జ్యోతి, వల్లయ్య, మ్యాథ్స్ టీచర్లు జాకోబు, నూతన్, గోపిచంద్ పాల్గొన్నారు.

పది విద్యార్థులకు ఉచిత ప్రయాణం

చీరాల అర్బన్: మండల పరిధిలో పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు ఆర్టీసీ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించినట్లు డిపో మేనేజర్ జె.శ్యామల శనివారం తెలిపారు. ఏప్రిల్ 3 నుంచి 18వ తేదీ వరకు పదోతరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్షల సమయంలో ఎలాంటి బస్ పాస్ లేకపోయినా హాల్ టిక్కెట్ ప్రమాణికంగా అన్ని పల్లెవెలుగు బస్సుల్లో ప్రయాణాన్ని అనుమతిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష రోజు మాత్రమే ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు గమనించాలని కోరారు.

పంట నష్టాలపై అంచనాలు తయారు చేయండి


కేవీ పాలెంలో నేలవాలిన మొక్కజొన్న పైరు పరిశీలిస్తున్న చైతన్య

బల్లికురవ: అకాల వర్షంతో పంట నష్టపోయిన పొలాలను పరిశీలించి అంచనాలు తయారు చేయాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య కోరారు. శనివారం అంబడిపూడి కొమ్మినేనివారిపాలెం గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులకు నేలవాలిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. వ్యవసాయాధికారి ఎస్‌వీపీ కుమారి, తహసీల్దార్ పి. సీతారత్నం, ఉద్యానవన శాఖాధికారి బి. హనుమంతనాయక్, రైతు ఉత్పత్తిదారుల సంఘ చైర్మన్ దివ్య రామాజంనేయులు, కేవీ పాలెం సొసైటీ అధ్యక్షుడు దర్శి రామకృష్ణారావు, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, స్థానిక నేతలు, చింతల శ్రీనివాసరావు, వెంకటనారాయణ, ఈర్తినేని పెద్దన్న, షేక్ శ్రీనువలి పాల్గొన్నారు.

150 ఎకరాల్లో పంట నష్టం

అద్దంకి: సంతమాగులూరు మండలంలో 150 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి. జెన్నమ్మ చెప్పారు. శనివారం మండలంలోని మన్నెకుల్లు, తంగేడుమల్లి, గురిజేపల్లి గ్రామాల్లో పర్యటించారు. అకాల వర్షానికి దెబ్బతిన్న అరటి పంటను పరిశీలించారు. ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ స్థానిక ఉద్యాన శాఖ అధికారులు ఇప్పటికే నివేదిక తయారు చేసి ఇచ్చారని చెప్పారు. మండలంలో 150 ఎకరాల్లో అరటి పంటకు నష్టం వాటిల్లినట్లు తెలుస్తోందన్నారు. ఈ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని చెప్పారు. మార్టూరు ఉద్యాన శాఖ అధికారి హనుమంత్‌నాయక్, రైతులున్నారు.

పదో తరగతి విద్యార్థులకు స్టేషనరీ అందజేత


మార్టూరులో స్టేషనరీ పంపిణీ చేస్తున్న దాతలు

మార్టూరు: స్థానిక మద్ది సత్యన్నారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 180 మంది పదో తరగతి విద్యార్థులకు శనివారం దాతలు పరీక్షలకు అవసరమైన మెటీరియల్ పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పేరం ప్రభాకర్ అదే పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న ఉయ్యాల నాగకుమారిలు 180 మంది పదోవతరగతి విద్యార్థులకు ప్యాడ్, స్కేలు, పెన్ను, పెన్సిల్ , రేజర్ తదితర సామగ్రి పంపిణీ చేశారు. హెచ్‌ఎం డి. డేవిడ్, ఉపాధ్యాయులు సుబ్బారావు, అంజనేయులు, శేషగిరి, అనురాధ పాల్గొన్నారు.

గ్రావెల్ వాహనాలు స్వాధీనం


పోలీసులు స్వాధీనం చేసుకున్న గ్రావెల్ లారీలు

ఇంకొల్లు (చినగంజాం): అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న మూడు టిప్పర్ లారీలను ఇంకొల్లు పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఒంగోలు మైనింగ్ అధికారులకు అప్పగించడంతో మూడు లారీలకు అధికారులు రూ. 30 వేలు జరిమానా విధించారు. అనుమతులు లేకుండా గ్రావెల్ తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ షేక్ నాయబ్‌రసూల్ హెచ్చరించారు.

చిరుధాన్యాలతో రోగనిరోధక శక్తి


మాట్లాడుతున్న బెస్లీ సాగర్


యద్దనపూడి: బాలింతలకు, గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

వేటపాలెం: చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల పుష్టిగా తయారవుతారని ప్రొఫెసర్ ఎస్. బెస్లీ సాగర్ తెలిపారు. అక్కాయిపాలెం పంచాయతీ లక్ష్మీపురంలో గల జీవ వైవిధ్య మండలి సౌజన్యంతో నిర్వహిస్తున్న నర్సరీలో చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తులపై ఆహార విజ్ఞాన సాంకేతి వారిచే మహిళలకు అవగాహన శనివారం నిర్వహించారు. చిరుధాన్యాల వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. శవనం చంద్రారెడ్డి, శ్రీను, నాగూర్ మయూరి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

యద్దనపూడి: పౌష్టికాహారం తీసుకోవటం ద్వారానే తల్లీబిడ్డల ఆరోగ్యం బాగుంటుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీహెచ్ సుజాత అన్నారు. పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పోలూరు గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో చిరుధాన్యాలు, పౌష్టికాహారంపై బాలింతలు, గర్భిణులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హైస్కూల్ విద్యార్థులతో కలిసి గ్రామంలో టూకేరన్ కార్యక్రమం నిర్వహించారు. ఆర్కె స్కూల్ ఉపాధ్యాయులు సీహెచ్. పద్మజ, ఎన్ విజయకుమారి, అంగన్‌వాడీ టీచర్లు సీహెచ్ జ్యోత్స్న, సురేంద్ర దేవి, సౌభాగ్యకుమారి, శివకోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాలు పూర్తి చేయండి


బల్లికురవ: బల్లికురవలో మాట్లాడుతున్న ఎంపీడీవో


మార్టూరు: ఇసుకదరిశిలో లే అవుట్ పరిశీలిస్తున్న అధికారులు

బల్లికురవ: ప్రభుత్వం జగనన్న కాలనీలు, సొంత స్థలాలకు మంజూరు చేసిన పక్కా గృహాలను పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో సీహెచ్ కృష్ణ కోరారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా బల్లికురవలోని జగనన్న కాలనీ పరిశీలించారు. పది గృహాలు నత్తనడకలో సాగటం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈవోఆర్డీ జి. సీతా మహాలక్ష్మి, హౌసింగ్ ఏఈ దుర్గా రమేష్, ఏపీఎం బి. సురేంద్రబాబు పాల్గొన్నారు.

త్వరగా పూర్తి చేసుకోవాలి

చీరాల టౌన్: సొంతింటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు సూచించారు. హౌసింగ్ డేను పురస్కరించుకుని శనివారం చీరాలనగర్ 1, చీరాల నగర్ 2 లేఅవుట్లలో జరుగుతున్న ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. ఏప్రిల్ 12న గృహ ప్రవేశాలు చేయాలన్నారు. ఏఈ శ్రీనివాసులు, సచివాలయాల ఉద్యోగులున్నారు.

జగనన్న లే అవుట్‌ల పరిశీలన

మార్టూరు: మండలంలోని రాజుపాలెం, ఇసుకదరిశి గ్రామాల్లో నిర్మాణాలు జరుపుకుంటున్న జగనన్న లేఅవుట్‌లను శనివారం హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ ఎం. శివప్రసాద్ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా అధికారులు మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. హౌసింగ్ పీడీ జేవీఎస్ఆర్‌కే ప్రసాద్, ఈఈ దశరథశర్మ, డీఈ ఎస్. మురళి, మాజీ జెడ్పీటీసీ వినుకొండ సుధాకర్, ఎంపీడీఓ జి. నితిన్, ఏఈ విజయానంద్, తహసీల్దార్ వెంకటరెడ్డి, ఏపీఎం రాజారత్నం, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, వీఓఏ, సీసీలు పాల్గొన్నారు.

రాహుల్‌పై అక్రమ కేసులకు కాంగ్రెస్ నిరసన

చీరాల రూరల్ : రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు కలిగించడం సమంజసం కాదని ఇది ప్రజా స్వామ్యానికి ఇది గొడ్డలి పెట్టువటం టిదని పీసీసీ సభ్యుడు అలీమ్ బాబు అన్నారు. శనివారం స్థానిక గడియార స్తంభం సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. ఎ. పుష్పరాజు, ఎం. మణిబాబు, రహ్మత్ అలీ పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు బానిసలు కావద్దు

చీరాల టౌన్: యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడి యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని చీరాల డీఎస్పీ పి.శ్రీకాంత్ సూచించారు. శనివారం వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో ×సంకల్పం౾ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐలు సోమశేఖర్, మల్లిఖార్జునరావు, ఎన్‌సీసీ అధికారులు పాల్గొన్నారు.

128 మందికి కంటి వైద్య పరీక్షలు


చింతపల్లిపాడులో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

యద్దనపూడి: మండలంలోని చింతపల్లిపాడులో శనివారం రోటరీక్లబ్ ఆఫ్ వారి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకుడు జంపని కోటేశ్వరావు సహకారంతో ఉచితకంటి వైద్యశిబిరం నిర్వహించారు. 128 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లజోళ్లు అందజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు కొర్రపాటి ఖాజారావు, సెక్రటరీ కుర్రా వెంకట రామయ్య, డాక్టర్ కొర్రపాటి సుబ్రమణ్యం, యూత్ చైర్మన్ రావి అంకమ్మచౌదరి, మాజీ అధ్యక్షుడు జాష్టి సాంబశివరావు, కోటేశ్వరావు, ఎన్విరాన్మెంట్ చైర్మన్ చెన్నుపాటి బసవరాములు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయ అటెండర్ గుండెపోటుతో మృతి


అంజనేయులు భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న బ్రహ్మానంద రెడ్డి

ఇంకొల్లు (చినగంజాం): ఎంపీడీఓ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న పత్తిపాటి ఆంజనేయులు (52) గుండెపోటుతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆయన గత నెల రోజులుగా పసికర్ల వ్యాధితో బాధపడుతుండగా వైద్య చికిత్స అనంతరం ఇటీవల స్వస్థత చేకూరడంతో ఇంకొల్లు ఎంపీడీఓ కార్యాలయంలో విధులకు హాజరవుతున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి బాత్‌రూంలో పడిపోవడంతో అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. వైద్యులు గుండెపోటుగా గుర్తించి వైద్యచికిత్సలు అందించినప్పటికీ మృతి చెందాడు. ఆంజనేయులు భార్య గతంలోనే మృతి చెందగా ఇరువురు కుమారులున్నారు. ఆయన మృతి పట్ల చినగంజాం మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి, ఇంకొల్లు, చినగంజాం ఎంపీడీఓ కార్యాలయాల సిబ్బంది నివాళులర్పించారు.

ప్రైవేటుకు దీటుగా ఫలితాలు సాధించాలి

వేటపాలెం: గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల్లో చదివుకొనే విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పదో తరగతిలో ఫలితాలు సాదించాలని పట్ట భద్రుల సంఘం అధ్యక్షుడు ప్రత్తి వెంకట సుబ్బారావు సూచించారు. మండల పరిషత్ ప్రాంగణలోగల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో స్టీల్ ప్లేట్లు, వాటర్ బాటిల్స్ ఉచితంగా శనివారం పంపిణీ చేశారు. చుండూరి నాగాంజనేయులు, గుంటి సుబ్రహ్మణ్యం, గుడిమాటి శేఖర్, ప్రత్తి శరత్‌బాబు, గొడవర్తి రామకృష్ణ, రావి మస్తాన్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొ న్నారు.